teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 150 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 25 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల ` 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## కబడ్డీ ప్రపంచకప్ విజేతగా భారత మహిళా జట్టు



ఫైనల్‌లో చైనీస్ తైపీపై 35-28 తేడాతో గెలుపు

వరుసగా రెండోసారి కబడ్డీ ప్రపంచకప్ కైవసం

జట్టును అభినందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ఈ విజయం యువతకు స్ఫూర్తినిస్తుందని వ్యాఖ్య

05

## కోకాపేట నియోపోలీస్‌లో ప్లాట్లకు రికార్డు ధరలు

రెండు ప్లాట్లకు ఈ-వేలం నిర్వహించిన ప్రభుత్వం

ఎకరం ధర రూ. 137.25 కోట్లు


9.90 ఎకరాలకు రూ. 1,355.33 కోట్లు సమకూర్చిన హెచ్ఎండిఏ

వజ్ర బిల్డర్స్‌కు దక్కిన ప్లాట్ నెం.17




రంగారెడ్డి, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా కోకాపేటలోని నియో పోలీసు లే ఔట్‌లోని రెండు ప్లాట్లకు ప్రభుత్వం సోమవారం ఈ-వేలం నిర్వహించింది. ఈ-వేలంలో ప్లాట్ నెంబర్

మిగతా 2 లో




# పంచాయతీ ఎన్నికలకు సిద్ధం




### ఎన్నికల సంఘానికి లేఖ రాసిన రాష్ట్ర ప్రభుత్వం

ఈ మేరకు ఎన్నికల సంఘానికి వివరాలు సమర్పణ

హైకోర్టు విచారణ అనంతరం నోటిఫికేషన్ విడుదల

మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహణకు ఈసీ ఏర్పాట్లు



పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ఈ మేరకు వివరాలను సమర్పించింది. ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేశామని పేర్కొంది. అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి సమర్పించిన సర్పంచ్, వార్డు సభ్యుల గెజిట్లను ఎన్నికల సంఘానికి పంపింది.

02



## వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు బోగీల పెంపు

సికింద్రాబాద్ -తిరుపతి మార్గంలో నిర్ణయం

ఈ నెల 26 నుంచి 20 బోగీలతో సర్వీస్

ప్రయాణికుల రద్దీ, డిమాండ్ దృష్ట్యా చర్య

.. వివరాలు 2లో

## మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

- రూ. 304 కోట్లు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- 3,57,098 గ్రామీణ స్వయం సహాయక సంఘాలకు లబ్ధి
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్
- మహిళా పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం: మంత్రి సీతక్క



02



## కొత్త వ్యాపారంలోకి అదానీ గ్రూప్

ఏవియేషన్- శిక్షణ రంగంలోకి అడుగు

ఎఫ్ఎస్‌టీసీ కొనుగోలుకు చర్చలు

హొరిజన్ ఏరో సొల్యూషన్స్ ద్వారా ప్రణాళిక

.. వివరాలు 2లో

## రైజింగ్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2025

డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహణ

భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాట్లు


సన్నాహాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అంతర్జాతీయ ప్రతినిధులు హాజరయ్యే అవకాశం

TELANGANA RISING GLOBAL SUMMIT DECEMBER 8-9, 2025 BHARAT FUTURE CITY HYDERABAD, TELANGANA

హైదరాబాద్, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 8, 9న రెండు రోజుల పాటు రైజింగ్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2025ను నిర్వహించబోతున్నారు.

మిగతా 2 లో




## టీజీటెట్-2026 దరఖాస్తులకు భారీ స్పందన

ఇప్పటివరకు 1.26 లక్షల దరఖాస్తులు

దరఖాస్తు గడువు నవంబర్ 29 వరకు

జనవరి 3 నుండి 31 వరకు పరీక్షలు

నవంబర్ 25 నుండి ఎడిట్ చేసుకునే అవకాశం

హైదరాబాద్, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్-2026) దరఖాస్తులకు అభ్యర్థుల నుంచి

మిగతా 2 లో

## 46 జీవోతో పంచాయతీ ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాం



- జీవో రద్దు చేయకపోతే ఉద్యమమే
- బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర కుల సంఘాల సమావేశం
- భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఆర్. కృష్ణయ్య

రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన ఈ రోజు హైదరాబాధ్ లోని బషీర్ బాగ్ చౌరస్తా లోని సురవరం ప్రతాపరెడ్డి గారి అడిటోరియం హాల్లో రాష్ట్ర బీసీ కుల సంఘాల జేఏసి సమావేశం జరిగింది. సమావేశంలో

మిగతా 2 లో





## కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సొంత నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు భూమిపూజ
- రూ.10,300 కోట్ల పనులను ప్రారంభించినట్లు వెల్లడి
- కొడంగల్‌లోని ప్రతీ ఎకరాకు నీరు అందిస్తానని హామీ

వికారాబాద్, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. హరేకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కిచెన్ షెడ్ నిర్మాణానికి భూమిపూజ

మిగతా 2 లో

## కార్మికులు మృతి ఘటనపై కవిత దిగ్భ్రాంతి




02

నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలకు డిమాండ్

మృతుల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి



## ఐబొమ్మ రవి కస్టడీ పూర్తి

కీలక విషయాలు వెల్లడి

ఐదు రోజుల విచారణలో పోలీసులకు సమాచారం

20 కోట్ల లావాదేవీలు గుర్తించిన సీసీఎస్ పోలీసులు

నేడే బెయిల్ పై వాదనలు..

27న కోర్టులో హాజరుకు ఆదేశం

02



## ఫ్రీ కంటెంట్ ప్రమాద సంకేతం

సైబర్ నేరాలపై సజ్జనార్ హెచ్చరికలు

NothingIsFree పేరుతో Xలో వరుస పోస్ట్‌లు

డేటా భద్రతపై హైదరాబాద్ నగర కమిషనర్ దృష్టి

02

# పంచాయతీ ఎన్నికలకు సిద్ధం




తెలంగాణ బ్యూరో, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ఈ మేరకు వివరాలను సమర్పించింది. ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేశామని పేర్కొంది. అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి సమర్పించిన సర్పంచ్, వార్డు సభ్యుల గెజిట్లను ఎన్నికల సంఘానికి పంపింది. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లతో పాటు లాటరీ పద్ధతిలో మహిళా రిజర్వేషన్ల ప్రక్రియను కూడా పూర్తి చేసింది. కాగా సోమవారం హైకోర్టులో స్థానిక ఎన్నికల పిటిషన్ పై విచారణ జరగాల్సి ఉండగా ప్రధాన జడ్జి సెలవులో ఉండటంతో నేటికీ విచారణ వాయిదా పడింది. ఈ విచారణ అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై నోటిఫికేషన్ జారీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. 12,733 పంచాయతీల్లో ఉన్న 1,12,288 వార్డుల్లో మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది.

## రైజింగ్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2025




మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు సోమవారం అధికారులు అందుకు సంబంధించిన లోగోను కూడా విడుదల చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న రైజింగ్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పరిశీలించారు. అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రమాణాలతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రైజింగ్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2025పై అధికారులతో అక్కడే సమీక్షా సమావేశం నిర్వహించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలు దేశాలకు చెందిన అంబాసిడర్లు, ఉన్నత స్థాయి ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉంది. కాగా, సమ్మిట్ తొలిరోజు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాల గురించి వివరించనున్నారు. రెండో రోజు తెలంగాణ భవిష్యత్తు దార్శనికత, ప్రణాళికలు పొందుపరిచిన తెలంగాణ రైజింగ్- 2047 డాక్యుమెంటును ఆవిష్కరిస్తారు. ప్రభుత్వ విభాగాలు తమ భవిష్యత్తు లక్ష్యాలను వివరించే ఆడియో, వీడియో ప్రదర్శనలు, ప్రజెంటేషన్లు ఇవ్వనున్నారు. వేడుకలకు హాజరయ్యే అతిథులకు వసతి సదుపాయాలతో పాటు కట్టుదిట్టమైన భద్రత కల్పించేందుకు అటు పోలీసు శాఖ, ఇటు అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## టీజీటెట్-2026 దరఖాస్తులకు భారీ స్పందన

మొదటి పేజీ తరువాయి

భారీ స్పందన లభిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఇప్పటివరకు మొత్తం 1,26,085 దరఖాస్తులు అందినట్లు టెట్ చైర్మన్ నవీన్ నికోలస్ తెలిపారు. టీజీటెట్-2026 దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 29 వరకు గడువు ఉంది. కాగా టెట్ పరీక్షలు జనవరి 3 నుండి 31 వరకు జరగనున్నాయి. సోమవారం సాయంత్రం వరకు అందిన ధరఖాస్తులు వివరాల ప్రకారం పేపర్1 కు 46,954, పేపర్2 కు 79,131 కాగా, మొత్తం1,26,085 దరఖాస్తులు అందినట్లు చైర్మన్ తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ అప్లికేషన్లలో తప్పులను ఎడిట్ చేసుకునేందుకు నవంబర్ 25 నుండి డిసెంబర్ 1 వరకు అవకాశం కల్పించారు. దరఖాస్తుల సవరణ కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 7093708883, 7093708884, 7093958881, నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## 46 జీవోతో పంచాయతీ ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాం




మొదటి పేజీ తరువాయి

అర్.కృష్ణయ్య గారు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం 46 జీవోతో జరుపుతున్న పంచాయతీ ఎన్నికలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని,పార్టీ పర రిజర్వేషన్లతో కాదు,రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరపాలని ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చట్టబద్ధంగా రిజర్వేషన్ల సాధనకై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు.ఇచ్చిన మాట తప్పడం సరైంది కాదని,46 జీవోను రద్దు చేసి ఎన్నికలను ఆపి,కోర్టుల్లో న్యాయపోరాటం, కేంద్రంలో రాజకీయ పోరాటం చేయాలని,కాదంటే బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందని కృష్ణయ్య అన్నారు.

## కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా



మొదటి పేజీ తరువాయి

చేశారు. అనంతరం అక్కడ జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.10,300 కోట్లతో చేపట్టబోయే పనులను ప్రారంభించినట్లు తెలిపారు. అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా కొడంగల్‌ను తీర్చిదిద్దుతా అని అన్నారు. కొడంగల్‌లోని ప్రతీ ఎకరాకు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ఢిల్లీలోని నోయిడా తరహాలో తెలంగాణకు కొడంగల్ మారబోతోందని అన్నారు. లగచర్లలో కుట్రలు చేసి భూసేకరణను అడ్డుకున్నారని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. అన్యాయంగా రైతులు కేసుల్లో ఇరుక్కునేలా చేశారని అన్నారు. రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల నోటిఫకేషన్ రాబోతోందని తనకు సమాచారం అందింది. ఈ సందర్భంగా ప్రజలకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను గ్రామాన్ని అభివృద్ధి చేసే అభ్యర్థులను, యువకులను సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో అభివృద్ధిని అడ్డుకునే వారికి అవకాశం ఇవ్వొద్దు ఎన్నికల్లో గెలిపించొద్దని విజ్ఞప్తి చేశారు.

## 'ఫ్రీ' కంటెంట్ "ప్రమాద సంకేతం" నష్టం



హైదరాబాద్, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): NothingIsFree ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ గురించి పరిచయం అవసరంలేదు. తాను ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చేలా మెలగడం ఆయన నైజం. పోలీస్ అధికారిగా నేరగాళ్ల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించారు. ఆర్టీసీ ఎండీగా, ఆర్టీసీలో వినూత్న విధానాలను అవలంబించి, తానేంటో నిరూపించు కున్నారు. ఇక బెట్టింగ్‌యాప్స్‌కు వ్యతిరేకంగా ఆయన చేపట్టిన ప్రచారం ఉద్యమంలా సాగింది. సామాన్యుల నుంచి సెలబ్రిటీల దాకా బెట్టింగ్ యాప్స్‌ను ప్రచారం చేసే వారి పాలిట సింహ స్వప్నమే అయ్యారు. తాజాగా హైదరాబాద్ నగర కమిషనర్‌గా సైబర్ నేరాలపై దృష్టిపెట్టరు. డేటా సేఫ్టీ గురించి తనదైన రీతిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్ లో చేసిన వరుస పోస్టులు పలువుర్ని ఆకట్టుకుంటున్నాయి. నెట్టింట వైరల్‌గా మారాయి. డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తగా ఉండటం ఒక ఆప్షన్ కాదు మీ భద్రతకు తప్పనిసరి! మీ డేటా మీ జీవితానికి సంబంధించిన అంశం. దాన్ని మీరు కాపాడుకోకపోతే మరెవ్వరూ కాపాడలేరు. తస్కరణకు గురైన డేటాను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు మీకు ఫేక్ లింకులు పంపుతారు, ప్రలోభపెట్టే కాల్స్ చేస్తారు. ఖాతాలు హ్యాక్ చేస్తారు. బ్లాక్‌మెయిలింగ్‌కు దిగుతారు. డబ్బులు గుల్ల చేస్తారు. డిజిటల్ అరెస్టులు లంటూ వ్యక్తిగతంగా వేధింపులకు దిగుతారు. ఒక్క క్లిక్‌తోనే మీ మొబైల్‌ను టార్గెట్ చేస్తారు. అనుమానాస్పదమైన సైట్లు, యాప్స్ ఎప్పుడూ క్లిక్ చేయొద్దు. Free movies, Free downloads, Free games ఇవన్నీ ప్రమాద సంకేతాలు. ఉచితం అనిపించే ఈ కంటెంట్ మీకు తాత్కాలిక ఎంజాయ్ ఇచ్చినా భవిష్యత్తులో జీవితాంతం నష్టాన్ని మిగిల్చే ప్రమాదం పొంచి ఉంది. మీ డేటా- మీ భద్రత. నమ్మదగిన వెబ్‌సైట్లనే వినియోగించండి. అపరిచిత లింక్‌లు ఓపెన్ చేయొద్దు. మీ ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లు పెట్టుకోండి. అనుమానాస్పద యాప్స్‌ను వెంటనే డిలీట్ చేయండి. అంటూ వరుస ట్వీట్లు చేశారు. డేటా చోరికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ హెల్ప్ లైన్ నంబర్ 1930 కాల్ చేయండి. లేదా జాతీయ సైబర్ క్రైం పోర్టల్ https://cybercrime.gov.inలో ఫిర్యాదు చేయండి అని సజ్జనార్ ప్రజల్నికోరారు.

## కోకాపేట నియోపోలీస్‌లో "ప్లాట్లకు" రికార్డు ధరలు




మొదటి పేజీ తరువాయి

17, 18కి రికార్డు ధర పలికింది. ఎకరం ధర 137.25 కోట్లు పలికింది. ప్లాట్ నెంబర్17లో 4.59 ఎకరాలు ఉండగా ఈ వేలంలో ఎకరానికి రూ.136.50 కోట్ల ధర పలికింది. ప్లాట్ నెంబర్ 18లో 5.31 ఎకరాలు ఉండగా ఈ వేలంలో ఎకరానికి రూ.137.25 కోట్ల ధర పలకడం గమనార్హం. సోమవారం వేలంలో 9.90 ఎకరాలకు రూ.1,355.33 కోట్లను హెచ్ఎండిఏ పొందడం విశేషం. 17లోని 4.59ఎకరాలను రూ.136.25కోట్లకు వజ్ర బిల్డర్ కంపెనీ దక్కించుకుంది. కాగా, అంతర్జాతీయ సంస్థలు, భారీ నిర్మాణ దారులను దృష్టిలో ఉంచుకొని హెచ్ఎండిఏ ఈ వేలం నిర్వహించింది. గతంలో కోకాపేట్‌లో ఎకరం రూ.100 కోట్ల వరకు వేలం వేయగా, ఈసారి కూడా దానికి మించి ధర పలకడం విశేషం. అంతర్జాతీయ హంగులతో లేఅవుట్ ఒకవైపు 2 కిలోమీటర్ల దూరంలోనే ఓఆర్ఆర్, మరోవైపు రాయదుర్గం ఐటీ కంపెనీలు, ఫైనాన్షియల్‌డిస్ట్రిక్ట్ సమీపంలో ఉండడంతో నియోపోలిస్ లేఅవుట్‌లో భూముల ధరలకు రెక్కలొచ్చాయని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చర్చించుకుంటున్నారు.

## మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు



తెలంగాణ బ్యూరో, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టింది. ఇప్పటికే మహిళల కోసం పలు పథకాలు ప్రారంభించగా తాజాగా మహిళా స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఈ మహిళా సంఘాలకు రూ.304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. 3,57,098 గ్రామీణ మహిళా స్వయం సహాయ సంఘాల ఖాతాల్లో ఈ నిధులను జమచేయబోతున్నారు. ఈ మేరకు సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లా డీఆర్డిఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**బీఆర్ఎస్ పై మండిపాటు:**

ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క ఏటూరు నాగారం నుంచి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందని మండిపడ్డారు. మహిళల పదుపు సొమ్మును సైతం గత ప్రభుత్వం కాజేసిందని విమర్శించారు. ఆడబిడ్డల కష్టాన్ని కాజేసి కన్నీళ్ళకు కారణమైన బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక కార్యక్రమాలు ప్రారంభించిందని చెప్పారు.

## వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు బోగీల పెంపు

సికింద్రాబాద్, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): సికింద్రాబాద్- తిరుపతి మధ్య నడిచే వందేభారత్ ఎక్స్ ప్రెస్ రైలు (నం.20701, 20702) బోగీలను పెంచుతూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 14 ఏసీ చైర్ కార్, 2 ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలతో నడుస్తుండగా ఈ నెల 26వ తేదీ నుంచి ఏసీ చైర్ కార్ బోగీలను 18కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. గతంలో 16 బోగీలను నడిచే ఈ రైలు ఇకపై 20 బోగీలతో నడవనుంది. నిత్యం వేంకటేశ్వర స్వామి దర్శనానికై తిరుపతి వెళ్లే భక్తుల సౌకర్యార్థం పగటి పూట నడిచే ఈ రైలుకు డిమాండ్ భారీగా ఉన్న నేపథ్యంలోనే బోగీలను పెంచినట్లు తెలుస్తోంది.

## కొత్త వ్యాపారంలోకి అదానీ గ్రూప్

న్యూ ఢిల్లీ, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): దేశీయ బిలియనీర్ గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టనుంది. ఇప్పటికే విమానయాన రంగంలో ఉన్న సంస్థ త్వరలో ఏవియేషన్-శిక్షణ వ్యాపారంలోకి ప్రవేశించనుంది. దీనికోసం అదానీ గ్రూప్ ఫ్లైట్ సిమ్యులేషన్ టెక్నిక్ సెంటర్(ఎఫ్ఎస్‌టీసీ)ను కొనుగోలు చేసేందుకు ముందస్తు చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. 2012లో ఏర్పాటైన ఎఫ్ఎస్‌టీసీ గురుగ్రామ్, హైదరాబాద్, ముంబైలలో ఉన్న నాలుగు సిమ్యులేటర్ కేంద్రాలతో పాటు హర్యానా, సూరత్, సోలాపూర్‌లలో నాలుగు విమాన శిక్షణ అకాడమీలను నిర్వహిస్తోంది. అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ (ఏడీఎస్‌టీ), ఫ్లైమ్ ఏరో మధ్య 50:50 జాయింట్ వెంచర్ అయిన హొరిజన్ ఏరో సొల్యూషన్స్ ద్వారా ఈ కొనుగోలు ప్రణాళికను అమలు చేయాలని భావిస్తున్నారు. ఏడీఎస్‌టీ పూర్తిగా అదానీ ఎంటర్‌ప్రైజెస్ యాజమాన్యంలో ఉంది. అయితే ఫ్లైమ్ ఏరోను ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్ కుమారుడు ప్రజయ్ పటేల్ ప్రమోట్ చేస్తున్నారు. ఎఫ్ఎస్‌టీసీ కంపెనీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 214.5 కోట్ల ఆదాయాన్ని, రూ. 124.2 కోట్ల నిర్వహణ లాభాలను నమోదు చేసింది.

# సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



ములుగు, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా అబ్బాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల కుమ్మరి పల్లె గ్రామంలో 10 లక్షల వ్యాయంతో శ్రీ పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క సిసి రోడ్ కొరకై శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, పల్లె జైపాల్ రెడ్డి, నల్లెల ఆనందం, మండల నాయకులు గుండ బిక్షపతి, చెక్క రవి, ఓదెల యాదగిరి తాటికంటి సంతోష్, యూత్ నాయకులు ముప్పారపు రమేష్, తరుణ్ ఇతర గ్రామ ప్రజలు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లోక కవిని యాది చేసుకున్న జిల్లా కళాకారులు

### ఘనంగా జరిగిన అందెశ్రీ సంస్మరణ సభ

### రాష్ట్ర గీతంతో ప్రతి అందరి గుండెల్లో నిలిచిన మహాకవి




ములుగు, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన లోక కవి డాక్టర్ అందెశ్రీ సంస్మరణ సభ కార్యక్రమం విజయవంతంగా సాగింది. సభలో వివిధ సంఘాల నాయకులు జిల్లా కళాకారులు అందెశ్రీ సాహిత్యాన్ని తన మాటలను గుర్తు చేసుకుంటూ పాటలతో నివాళి తెలియజేశారు. జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న మాట్లాడుతూ పశువుల కాపరిగా మొదలై ప్రపంచాన్ని చుట్టివచ్చిన లోకకవి ప్రస్తానం అందరికీ ఆదర్శనీయం. జానపద, పల్లె, ఉద్యమ గీతాలతో పాటు రాష్ట్ర గీతం అందించిన మహాకవి తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి అందెశ్రీ అనీ అన్నారు. ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ మాట్లాడుతూ విశ్వ కవి అంత్యక్రియలకు తన విలువైన సమయాన్ని వెచ్చించి ప్రత్యక్షంగా దగ్గరుండి జరిపించి యావత్తు దళిత సమాజం మరువలేని వ్యక్తి అయ్యారనీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రుణపడి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్, ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు చంటి భద్రయ్య, దళిత సంఘం నాయకులు బొచ్చు సమ్మయ్య, రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు జన్ను రవి, రత్నం ప్రవీణ్ కుమార్, నిరుద్యో కళాకాల సంఘం అధ్యక్షులు మోతే రమేష్, సీనియర్ కళాకారులు పోరిక సామ్యూల్ నాయక్, రాగుల శంకర్, ఎండి రహీముద్దీన్, రేలా విజయ్, అమ్మపాట తిరుపతి, పత్తిపల్లి రాజేందర్, కొడిమల కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# భూమి పట్టాలు లేక అవస్థలు పడుతున్న రైతులు

### కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పల్లెబోయిన తిరుపతి





కొత్తపల్లి గోరి, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో భూముల పట్టాలు లేని రైతులు, సర్వే నంబర్ 391, 1652, 1653 లో భూ పట్టాలు లేక రైతులు గత 50యేండ్ల నుండి నానా అవస్తలు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని రైతులు అడగని అధికారి లేదు, నాయకుడు లేదు,కానీ ఏ ఒక్కరు దీనికి పరిష్కారం చూపలేదు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ సమస్యను గాలికి వదిలేస్తున్నాయి. నేను ఒక అధికార పార్టీ యూత్ అద్యక్షుడుగా ఉన్నప్పటికీ ఈ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు ఎమ్మెల్యే, మంత్రులు, కలెక్టర్ లను కలవడం జరిగింది. అలాగే పట్టాలు లేక రైతు భరోసా, బీమా, బ్యాంక్ లోన్ లు అందక రైతులు ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని చేతులు జోడించి, మంత్రి సీతక్కకి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి, అధికారులను కోరుకుంటున్నాను. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు, అధికారులు, విఫలమయ్యారని ఈ సందర్భంగా వారు ద్వాజమెత్తారు. అలాగే ఈ సమస్య తక్షణమే పరిష్కరించండి లేనియెడల రైతులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అలాగే ఈ సమస్య తక్షణమే పరిష్కరించండి లేనియెడల రైతులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కొత్తపల్లి గోరిలో ఇందిరమ్మ చీరల పంపిణీ

### మహిళల వ్యాపార అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు

### గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



కొత్తపల్లిగోరి, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీలో భాగంగా మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి, వారు వ్యాపార రంగంలో రాణించేలా వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్లు పంచాయతీరాజ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని గవర్నమెంట్ హైస్కూల్ గ్రౌండ్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో మహిళలకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అద్దె బస్సులకు యజమానులను చేయడం, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ లాంటి ఎన్నో కార్యక్రమాలను వారిని ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. ఇందిరాగాంధీ చేసిన అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దేశ ప్రగతి, పేదల అభ్యున్నతి కోసం ప్రాణాలర్పించిన మహనీయురాలు ఇందిరాగాంధీ అని ఆయన కొనియాడారు. ఆమె ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసినా దేశ సమగ్రత, సమైక్యత కోసం కఠిన నిర్ణయాలు తీసుకున్నారని వెల్లడించారు. ఇందిరమ్మ పాలనే ఆదర్శంగా పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**జగ్గయ్యపేటలో..**

మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే జీఎస్సార్ జగ్గయ్యపేట గ్రామంలో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.20 లక్షలతో రామగుండాలపల్లి రోడ్డులో కొత్తగా నిర్మించిన పంట పొలాలకు వెళ్లే ఆయకట్టు రోడ్డును ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన స్మశాన వాటికకు వెళ్ళే రోడ్డు ప్రారంభించారు. ఇటీవల కరెంట్ షాక్ కు గురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్త తనుగుల మల్లయ్య ను ఎమ్మెల్యే పరామర్శించారు.

**కొత్తపల్లిగోరిలో..**

గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

కొత్తపల్లిగోరి మరియు రేగొండ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 28 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.8,88,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.

# వృద్ధాశ్రమం పునరుద్ధరణను ప్రారంభించిన మంత్రి సీతక్క











మంగపేట, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా మంగపేట మండలంలో కస్తూరి బాయి మహిళా మండలి వృద్ధాశ్రమం పునరుద్ధరణను ప్రారంభించారు. ఐటీడీఏ గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా, ఐటీడీఏ సహకారంతో చేపట్టిన జిఐ షీట్ల పైకప్పుతో కూడిన జిఐ షీట్ల సివిల్ పనుల పునరుద్ధరణ, సీసీ ప్లాట్‌ఫారమ్, సైడ్ డ్రెయిన్లు మరియు ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, టాయిలెట్ తలుపులు, డైనింగ్ ప్లాట్‌ఫారమ్, వాల్ ప్యాచ్ వర్క్ ప్లాస్టరింగ్ మొదలైన మౌలిక సదుపాయాలను ఈ పునరుద్ధరణ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వృద్ధాశ్రమ సభ్యులతో సంభాషించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క వృద్ధులకు దుప్పట్లు, చీరలు, బట్టలు, పండ్లను కూడా పంపిణీ చేశారు. వృద్ధాశ్రమ సభ్యుల సురక్షితంగా ఉండటానికి కీలకమైన మౌలిక సదుపాయాలను ఐటీడీఏ, డి డబ్ల్యూ ఓ, స్టేట్ బ్యాంక్‌ల సంయుక్త కృషి చేశారు. అంతేకాకుండా, వర్షాకాల సంబంధిత సమస్యలను నివారించడానికి ప్లాట్ క్లియరింగ్, డ్రెయిన్ నిర్మాణం మరియు పైకప్పు లీకేజీని కూడా తనిఖీ చేశారు. కుటుంబాలు విడిచిపెట్టిన సీనియర్ సిటిజన్లు లేదా కుటుంబాలు లేనివారు వృద్ధాశ్రమంలో నివసించే వారి శ్రేయస్సు మరియు అనుకూలమైన వాతావరణంలో ఉండటానికి వీలుగా గీజర్లు, లైట్లు, ఫ్రిజ్, కూలర్లు, పరుపులు, బెడ్‌షీట్‌లను కూడా కొనుగోలు చేస్తున్నారు. ఐటీడీఏ ఏటూరునాగారం కార్యాలయం వైద్య సిబ్బంది తరచుగా వైద్య శిబిరాలను నిర్వహిస్తోంది, పరీక్షల కోసం నమూనాలు తీసుకుంటోంది మరియు వ్యక్తుల ఆరోగ్య పరిస్థితి మరియు వారికి ఇవ్వబడుతున్న మందులను ఎప్పటికప్పుడు సేకరిస్తోంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, సీడీపీఓ, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఒడి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డిప్యూటీ తహశీల్దార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్ అసిస్టెంట్ రాము, తదుతరులు పాల్గొన్నారు.

# ప్రతి గుత్తి కోయ గుడాల్లో సోలార్ విద్యుత్, బోర్ వెల్స్ ఏర్పాటు చేస్తాం

### అడవికి హాని కలిగిస్తే కఠిన చర్యలు

### రిలియబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

### రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క




ములుగు జిల్లా, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): ప్రతి గుత్తి కోయ గుడాల్లో సోలార్ విద్యుత్, బోర్ వెల్స్ ఏర్పాటు చేస్తామని , అటవీ ప్రాంతంలో నివసించే వారు అటవీకి హాని కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ఏటూరు నాగారం మండలంలోని బుటారం గుత్తి కోయ గూడెంలో రిలియబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సహకారం తో చింతలపాడు, గుండంగా వాయ్, గంటలకుంట ల గుత్తి కోయలకు 208 బ్లాంకెట్స్, స్వెటర్లను

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రిలియబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సహకారం తో చింతలపాడు, గుండంగా వాయ్, గంటలకుంట ల గుత్తి కోయలకు 208 బ్లాంకెట్స్, స్వెటర్లను అందించడం జరిగిందని అటవీ ప్రాంతాలలో నివసించే గుత్తి కోయలకు సేవ చేయాలని ఆలోచనతో ముందుకు వచ్చిన ట్రస్ట్ వారిని మంత్రి ప్రశంసించారు. గుత్తి కోయ గుంపులలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి ఈ ప్రాంతాలలో సోలార్ విద్యుత్ దీపాలను, బోర్లు వేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో రూపొందిస్తుందని తెలిపారు. అటవీ మధ్య ప్రాంతంలో ఉండే గుత్తి గుంపు ఆదివాసీలు ఇకపై ఎవరూ కూడా అడవిని హరించకూడదని దానికి మీరే సంరక్షకులుగా ఉంటూ అడవి తల్లితో ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వమిది

**ప్రభుత్వ పథకాలన్నీ మహిళల పేరిటే అమలు**

**కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు అందించడమే లక్ష్యం**

**మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



ములుగు జిల్లా, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): మహిళలు ఆత్మ గౌరవంతో బ్రతకాలని, మహిళాభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్న ప్రతీ సంక్షేమ పథకం మహిళల పేరిట అమలు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని రైతు వేదికలో మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం కన్నాయిగూడెం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 102 సంఘాలకు 6 కోట్ల 47 లక్షల 55 వేల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం కన్నాయిగూడెం మండల పరిధిలోని 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం ఏటూరు నాగారం మండలంలోని గిరిజన భవనంలో మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఏటూరు నాగారం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 152 సంఘాలకు 9 కోట్ల 50 లక్షల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. ఏటూరు నాగారం మండల పరిధిలోని 17 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. సోమవారం మంగపేట మండలం లోని రైతు వేదికలో మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మంగపేట మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 419 సంఘాలకు 32 కోట్ల 72 లక్షల 50 వేల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం మంగపేట మండల పరిధిలోని 55 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం మంగపేట లోని కస్తూరీభాయి మహిళా మండలి వృద్ధాశ్రమం లోని వృద్ధులకు మంత్రి సీతక్, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. లతో కలిసి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులను కోటి మందికి చేర్చి వారికి కోటి చీరలను పంపిణీ చేయడమే కాకుండా వారందరిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సంకల్పించుకుందని వారికి ప్రభుత్వ ప్రోత్సాహకాలను బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలకు మొట్టమొదటిసారిగా పావలా వడ్డీకే రుణాలు అదించిన ఘనత మన ప్రజా ప్రభుత్వానికే దక్కిందని, వడ్డీ లేని రుణాలను అందించిన ఘనత కూడా ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. మహిళలు కుటుంబం గడపడం కోసం వడ్డీ రుణాల కోసం వ్యాపారస్తుల చుట్టూ తిరిగేవారని, వారి అవకాశాన్ని ఆసరగా తీసుకొని వ్యాపారస్తులు అధిక వడ్డీలకు రుణాలను ఇచ్చి వారిని అనేక ఇబ్బందులకు గురి చేసి భూమి, పుస్తెలతాడు, గృహాలను సైతం అమ్ముకునేవారని వార కష్టాలను చూసి దిగవంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీకే రుణాలను అందించే పథకాన్ని ప్రారంభించారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశంతోనే వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని తెలిపారు. గతంలో మహిళా సంఘ సభ్యులు వడ్డీలు కట్టలేక బ్యాంకులలో మొండి బకాయిలుగా ఉన్నారని , ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 27 వేల కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ఏ పి ఓ వసంత రావు, తహసిల్దార్, ఎంపి డి ఓ, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

**రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి వడ్డీ లేని రుణాల పంపిణీ**

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): 3.50 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణి అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి ఘనంగా నిర్వహించాలి, మంత్రులు, ఎమ్మెల్యేలకు ముందస్తుగా సమాచారం అందించి సమన్వయం చేసుకోవాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ కు డిప్యూటీ సీఎం ఆదేశం, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరిగే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మండల సమాఖ్య తో పాటు గ్రామ సమాఖ్యలో ముఖ్యులందరూ హాజరయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలి. గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని వదిలేసింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళల్లో ఒక నమ్మకం, ధైర్యం వచ్చిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రెండు మూడు దఫాలుగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశాం. ఈనెల 25న మరో మారు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు పంచబోతున్నామని వివరించారు. రాష్ట్రంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్లు అద్భుతంగా నిర్వహించారు. ప్రతి మండలం నుంచి సమాచారం అందింది అని డిప్యూటీ సీఎం తెలిపారు. నాణ్యతతో కూడిన మంచి డిజైన్లు కలిగిన చీరలను పంపిణీ చేశారని మహిళా మణులు ఆనందం వ్యక్తం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలు చేరవేయడంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విజయవంతం చేసినందుకు కలెక్టర్లు అందరిని అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సీతక్క, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ ప్రాథమిక సహకార సొసైటీల ద్వారా సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): జిల్లాలో మల్టీ పర్పస్ ప్రాథమిక సహకార సొసైటీల ద్వారా రైతులకు,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. సోమవారం మహబూబాబాద్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దంతాలపల్లి, పెద్ద వంగర, కంబాలపల్లి, అప్పారాజుపల్లి, గంగారం లలో నూతన సొసైటీ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, రాష్ట్రస్థాయి కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం (3) సొసైటీలకు ఆమోదం తెలిపి ఒక సొసైటీ కొరకు ప్రాథమిక సహకార సంఘ సభ్యుల కమిటీ ద్వారా క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ మల్టీపర్పస్ సహకార అభివృద్ధి సొసైటీల ద్వారా రైతులకు,ప్రజలకు యూరియా, ఫెర్టిలైజర్స్, వ్యవసాయ, తదితర సేవలు అందించడం జరుగుతుందని రైతులకు త్వరగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఉపయోగపడతాయని అన్నారు. మిగతా సొసైటీల ఎంపిక ప్రభుత్వం సూచించిన జాయింట్ కమిషన్ ద్వారా చర్యలు తీసుకొని ప్రతిపాదించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)అనిల్ కుమార్,జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, డిసిసిబి సీఈఓ వజీర్ సుల్తాన్, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఫిషరీస్ జిల్లా అధికారి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వరం లయన్స్ క్వెస్ట్ కార్యక్రమం

**కొండపల్లి రేణుక**

**ఉపాధ్యాయ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన పరశురాములు**



జనగామ నవంబర్ 24(తీన్మార్ న్యూస్): విద్యార్థులకు నైతిక విలువలు, పాజిటివ్ లెర్నింగ్, వ్యక్తిత్వ వికాసం, సామాజికాభివృద్ధి, ఆరోగ్యం, రక్షణ, నాయకత్వ ప్రస్థానం, సేవాదృక్పథం తదితర అంశాలపై బోధనాంశలు గల లయన్స్ క్వెస్ట్ కార్యక్రమం విద్యార్థులకు వరం లాంటిదని లయన్స్ క్వెస్ట్ మాస్టర్ ట్రైనర్ లయన్ కొండపల్లి రేణుక అన్నారు. జిల్లా కేంద్రం జనగామలో నిర్వహిస్తున్న రెండు రోజుల ఉపాధ్యాయ శిక్షణా శిబిరంలో పాల్గొని ఆమె శిక్షణ ఇస్తున్నారు. సోమవారం ఉదయం ఏకశిల బిఇడి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి క్వెస్ట్ జిల్లా చైర్మన్ లయన్ కానుగంటి సుభాష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్న పది పాఠశాలల నుండి 25 మంది టీచర్లు శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నారని, వారు ఈ రెండు రోజులపాటు పాటించవలసిన నియమాలను వివరించారు. ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ వ్యాప్తంగా విద్యార్థులు తమ సత్ప్రవర్తన ద్వారా ఉత్తమ పౌరులుగా రాణించుటకు లయన్స్ క్వెస్ట్ కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమ నిర్వహణలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంలో లయన్ కొండపల్లి రేణుక అందిస్తున్న సహకారం అద్భుతమని అన్నారు. అరుదైన ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహణకు ఆతిథ్యం ఇచ్చిన లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ టీం సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న రీజియన్ చైర్మన్ లయన్ రామిని శ్రీనివాసులు అభ్యాసకులకు అభినందనలు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ కారంపూడి సత్యనారాయణ, కోశాధికారి లయన్ సుదగాని ప్రవీణ్, శిబిరం కోఆర్డినేటర్ లయన్ కె. రాజశేఖర్ రెడ్డి, ఏకశిల బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో పట్టణంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్, గీతాంజలి ఉన్నత పాఠశాల, శ్రీ అరబిందో హై స్కూల్, ఎస్. పి. ఆర్. హైస్కూల్, సాన్ మారియా హై స్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్ హైదరాబాద్ రోడ్, సెయింట్ పాల్స్ హై స్కూల్, గౌతం మోడల్ స్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్ టౌన్ పాఠశాలల నుండి 25 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధికి మహర్దశ**

**సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి**



ఆత్మకూరు, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): సోమవారం ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి గ్రామానికి నాణ్యతమైన సిసి రోడ్, సైడ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలకు నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నేతలు**



హన్మకొండ, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, పిసిసి సభ్యులు బత్తినీ శ్రీనివాస్ రావు, పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా రామకృష్ణ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వేంకటేశ్వర్లు ఆర్ బి గెస్ట్ హౌస్ లో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మొహమ్మద్ అబూబాకర్, నెక్కొండ కిషన్, బిళ్ళ రమణా రెడ్డి, నాయిని లక్ష్మా రెడ్డి, నవీన్ రావు తదితరులు పాల్గొన్నారు

# నగరంలో పలుచోట్ల మంచినీటి సరఫరా నిలిపివేత

## కృష్ణా ఫేజ్-1, 2, 3 ద్వారా సరఫరాలో అంతరాయం

## ఉ. 10 గం. నుంచి సా. 4 గం. వరకు విద్యుత్ నిలిపివేత

## ప్రభావిత ప్రాంతాల వివరాలు వెల్లడి




హైదరాబాద్, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ పరిధిలో పలుచోట్ల బుధవారం రోజు మంచినీటి సరఫరా నిలిపివేయనున్నారు. హైదరాబాద్ నగరానికి కృష్ణా ఫేజ్-1, 2, 3 ద్వారా అందిస్తున్న మంచినీటి సరఫరాపై ఆరు గంటలపాటు అంతరాయం ఏర్పడనుంది. నాసర్లపల్లి జలమండలి పంపింగ్ స్టేషన్ల వద్ద ఉన్న 132 కేవీ సబ్‌స్టేషన్లలో బల్క్ ఫీడర్ల నిర్వహణా పనులు, అలాగే దెబ్బతిన్న కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు మార్పిడి పనుల కోసం టీజీ ట్రాన్స్‌కో బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనుంది. విద్యుత్ నిలిపివేత కారణంగా కృష్ణా ఫేజ్-1, 2 3లకు అనుబంధంగా ఉన్న డివిజన్ పరిధుల్లో నీటి సరఫరాలో పాక్షిక అంతరాయం తప్పనిసరి కానుంది. కాబట్టి నీటి సరఫరాలో అంతరాయం కలగనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్బీ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు**

1. ఓ అండ్ ఏం డివిజన్ నం-1: చార్మినార్
2. ఓ అండ్ ఏం డివిజన్ నం-2: వినయ్ నగర్
3. ఓ అండ్ ఏం డివిజన్ నం-3: బోజగుట్ట
4. ఓ అండ్ ఏం డివిజన్ నం-4:రెడ్ హిల్స్
5. ఓ అండ్ ఏం డివిజన్ నం-5: నారాయణ గూడ
6. ఓ అండ్ ఏం డివిజన్ నం-6:ఎస్ ఆర్ నగర్
7. ఓ అండ్ ఏం డివిజన్ నం-7: మారేడ్ పల్లి
8. ఓ అండ్ ఏం డివిజన్ నం-8: రియాసత్ నగర్
9. ఓ అండ్ ఏం డివిజన్ నం-9: కూకట్ పల్లి
10. ఓ అండ్ ఏం డివిజన్ నం-10: సాహెబ్ నగర్
11. ఓ అండ్ ఏం డివిజన్ నం-11: హయత్ నగర్
12. ఓ అండ్ ఏం డివిజన్ నం-13: సైనిక్ పురి
13. ఓ అండ్ ఏం డివిజన్ నం-14: ఉప్పల్
14. ఓ అండ్ ఏం డివిజన్ నం-15: హఫీజ్ పేట్
15. ఓ అండ్ ఏం డివిజన్ నం-16: రాజేంద్ర నగర్
16. ఓ అండ్ ఏం డివిజన్ నం-18: మణికొండ
17. ఓ అండ్ ఏం డివిజన్ నం-19: బోడుప్పల్
18. ఓ అండ్ ఏం డివిజన్ నం-20: మీర్ పేట్ డివిజన్ ప్రాంతాలు

# కార్మికులు మృతి ఘటనపై కవిత దిగ్భ్రాంతి



హైదరాబాద్, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): సనత్ నగర్ ఈఎస్ఐ హాస్పిటల్ రెనోవేషన్ పనులు చేస్తుండగా సెంట్రింగ్ కూలి కార్మికులు మృతి చెందిన ఘటనపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె సోమవారం ఎక్స్ వేదిగా ఒక ప్రకటన విడుదల చేశారు. హాస్పిటల్ మరమ్మతు పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ముగ్గురి మరణానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కవిత విజ్ఞప్తి చేశారు. కాగా, హైదరాబాద్ సనత్‌నగర్‌లో ని ఈఎస్ఐ ఆస్పత్రిలో సోమవారం బిల్డింగ్ రెనోవేషన్ వర్క్ చేస్తుండగా ఒక్కసారిగా సెంట్రింగ్ కూలిపోయింది. ఆ సమయంలో అక్కడున్న ముగ్గురు కార్మికులపై స్లాబ్ పెచ్చులు పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. అలాగే మరికొందరు గాయపడ్డారని, వెంటనే వారిని హాస్పిటల్‌లోకి తరలించి, చికిత్స అందిస్తున్నట్టు సమాచారం.

# పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలి

## రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం గోరికొత్తపల్లి మండల కేంద్రంలో గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ

పేదరికం తగ్గాలంటే మహిళ ల చేతిలో డబ్బు ఉండాలని, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. తెలంగాణలో అడబిడ్డలకు చీరలు సారె ఇవ్వడం అనవాయితి అని మహిళలు సంతోషంగా ఉంటే ఇల్లు సంతోషంగా ఉంటుందని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ స్ఫూర్తితో మహిళలు ధైర్యంగా, ఆర్థికంగా ఎదగాలని ఇందిరా మహిళా శక్తి అని పేరు పెట్టడం జరిగిందని అన్నారు. మహిళలు ఆకాశంలో సగమని, పురుషులతో సమానంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. మన్నిక నాణ్యత కలిగిన చీరెలు పంపిణీ చేస్తున్నామని సిరిసిల్లలో మహిళా సంఘాల సభ్యులు పరిశీలించి నీలి రంగులు చీరెలు ఎంపిక చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘంలో సభ్యులుగా ఉంటే మహిళలకు భరోసా అని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ద్వారా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లకు 6 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పకడ్బందీగా చీరెలు పంపిణీ చేస్తున్నామని ఆధార్, ఫోటో తీసుకుంటున్నామని వివరించారు. కష్టాలు శాశ్వతం కాదని, కన్నీళ్లు పెట్టుకోవద్దని ధైర్యంగా ఉండాలని అన్నారు. మహిళలంటే శక్తి, యుక్తి ఉండాలని స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్తు కేంద్రాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, మీసేవ కేంద్రాలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు వంటి అంటే అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరున మంజూరు చేస్తున్నామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మూడున్నర ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంటే ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మహిళల పేరున మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన 6 కోట్ల రుణాన్ని వడ్డీలేని రుణాన్ని అందించనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ పథకం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధనకు అవకాశం కలుగుతుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమై పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నదే. ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కొత్తపల్లి గోరి, చిట్యాల, గణపురం, శాయంపేట మండలాలలో మహిళల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చామని వారికి నెలకు 70 వేల వరకు ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా రుణాలు అందించనున్నామని, రుణాలను. సద్వినియోగం చేసుకొని పాడి యూనిట్లు వంటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. గణపురంలో 250 కోట్లతో మిర్చి నుండి ఆయిల్ తీసే పరిశ్రమ, అలాగే గాంధీనగర్లో 200 కోట్లతో హైదరాబాద్, వరంగల్ కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నామని వివరించారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టామని ఇందుకోసం నెలకు ప్రభుత్వానికి 400 కోట్ల రూపాయలు భారం పడుతున్నట్టు తెలిపారు. సంవత్సరానికి 4 వేల కోట్లు భారం అయినప్పటికీ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మండల ప్రజలకు అత్యవసర సేవలకు అంబులెన్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆడబిడ్డల ఆశీస్సులు ఈ ప్రభుత్వానికి ఉండాలని ఆయన తెలిపారు. మండలంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు పంచాయతీరాజ్ శాఖ నుండి 52 కోట్ల రూపాయలు సీతక్క మంజూరు చేసినందుకు అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి మంచి పథకమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించి అన్ని జిల్లాల్లోని మహిళ సంఘాలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మహిళా శక్తి ద్వారా మహిళలు అభివృద్ధి సాధించాలని ఆయన స్పష్టం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ద్వారా పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మహిళల పేరుతో క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు సోలార్, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నామని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా యంత్రాంగం మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా ఉంటుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపీడీవో రాంప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐబొమ్మ రవి కస్టడీ పూర్తి



హైదరాబాద్, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): సినిమాలను పైరసీ చేసి వాటిని ఐబొమ్మ, బొప్పం టీవీ వెబ్ సైట్లలో పెట్టిన ఐబొమ్మ రవిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇటీవలే అతడిని సీసీఎస్ పోలీసులు ఐదురోజుల కస్టడీకి తీసుకోగా నసోమవారంతో ఆ కస్టడీ ముగిసింది. ఐదురోజుల విచారణలో పోలీసులు రవి నుంచి కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. రవి ఒక్కడే పైరసీ చేసినట్లు నిర్ధారించారు. టెలిగ్రామ్ ద్వారా పైరసీ సినిమాలను కొన్నట్లుగా తెలుసుకున్నారు. అతని బ్యాంక్ అకౌంట్లో రూ.20 కోట్ల లావాదేవీలను గుర్తించారు. సినిమాలు చూసేందుకు వెబ్ సైట్ ఓపెన్ చేసిన వారికి ఏపీకే లింక్స్ పంపి బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్లు చేశాడని, ఆ నిధులను భారత్ లో ఉన్న ఐడీఎఫ్సీ బ్యాంకుకు మళ్లించినట్లు గుర్తించారు. కస్టడీ ముగిసిన అనంతరం రవిని చంచల్ గూడ జైలుకు తరలించారు. ఇక కస్టడీలో తొలిరోజు వెబ్ సైట్లు, సర్వర్లు, బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులతో రవికి ఉన్న సంబంధాలు, ట్రాన్సాక్షన్లపై పోలీసులు విచారణ చేశారు. రెండోరోజు ఎస్బీఐ టర్మ్ ఇన్సూరెన్స్ లో ప్రత్యక్షమైన సినిమాలు, బ్యాంకు లావాదేవీలపై ప్రశ్నించారు. మూడోరోజు రవి వాడిన ఐపీ అడ్రస్ ల గురించి సీపీ సజ్జనార్ విచారించారి. ఎథికల్ హ్యాకర్లను పిలిపించి సర్వర్లు, ఇతర అంశాలపై సైబర్ క్రైమ్ పోలీసులు ఆరా తీశారు. నాలుగవ రోజు బ్యాంక్ అకౌంట్ల ట్రాన్సాక్షన్లు, విదేశాల్లో ఉన్న నెట్ వర్క్ లు, బెట్టింగ్ యాడ్స్ నుంచి వచ్చిన సొమ్మును వాడిన తీరుపై ప్రశ్నించారు. అలాగే ఈఆర్ ఇన్ఫోటెక్ కంపెనీ పేరుతో ఉన్న డొమైన్ల కొనుగోలుపై కూడా రవిని ప్రశ్నించారు.

కాగా విచారణలో రవి తమకు పూర్తిగా సహకరించలేదని పోలీసులు చెప్తున్నారు. నాల్గవ రోజు విచారణలో గుర్తులేదు, మర్చిపోయానని సమాధానాలివ్వడంతో ఖంగుతిన్నామన్నారు. పోలీసుల వాదనను రవి తరపు అడ్వొకేట్ శ్రీనాథ్ తెలిపారు. విచారణకు రవి సహకరించలేదన్నది అవాస్తవమని పేర్కొన్నారు. నేడే రవి బెయిల్ పై వాదనలు జరుగుతాయన్నారు. రవిపై మొత్తం 5 కేసులు నమోదవ్వగా ఒక కేసులోనే రిమాండ్ విధించారని తెలిపారు. ఒక్కోకేసులో పీటీ వారెంట్ సపరేట్ గా వేస్తుండటంతో కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు సూచించిందన్నారు. 27న రవిని కోర్టులో హాజరు పరచాలని నాంపల్లి కోర్టు ఆదేశించినట్లు తెలిపారు.

# కబడ్డీ ప్రపంచకప్ విజేతగా భారత మహిళా జట్టు

న్యూ ఢిల్లీ, నవంబర్ 24 (తీన్మార్ న్యూస్): ఫైనల్‌లో భారత్ - చైనీస్ తైపీ జట్టును 35-28 తేడాతో ఓడించింది. వరుసగా రెండోసారి కబడ్డీ ప్రపంచకప్ విజేతగా నిలిచి భారత మహిళల జట్టు నయా చరిత్రను లిఖించింది. కబడ్డీ ప్రపంచ కప్ గెలిచి, దేశం గర్వపడేలా చేసినందుకు భారత మహిళా కబడ్డీ జట్టును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో, శ్రీ మోదీ మాట్లాడుతూ, జట్టు అత్యుత్తమ ధైర్యాన్ని, నైపుణ్యాలను మరియు అంకితభావాన్ని ప్రదర్శించిందని అన్నారు. కబడ్డీ జట్టు విజయం లెక్కలేనన్ని యువత కబడ్డీని కొనసాగించడానికి, పెద్ద కలలు కనడానికి మరియు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ప్రేరణనిస్తుందని ప్రధాని అన్నారు.





# నెలసరి సమయంలో విపరీతమైన నొప్పులు ఉండే మహిళలు..

## ఈ చిట్కాలను పాటిస్తే ఫలితం ఉంటుంది..!

నెలసరి సమయంలో మహిళలకు ఉండే నొప్పులు, వారు పడే బాధ వర్ణనాతీతం. కొందరు మహిళలకు హార్మోన్ల సమస్యలు ఉన్నా ఇలాగే జరుగుతుంది. అలాగే పీఎంఎస్ దశలో ఉన్నవారికి కూడా తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి. నెలసరి సమయంలో వచ్చే నొప్పులు సహజమే అయినప్పటికీ కొందరికి ఈ నొప్పులు మరీ తీవ్రంగా ఉంటాయి. అవి వారిని తరచూ ఇబ్బందులకు గురి చేస్తూనే ఉంటాయి. దీంతో చెప్పలేని నొప్పి, బాధ ఉంటాయి. ఈ క్రమంలో వారు ఏ పనిచేయకపోతుంటారు. అలాగే ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి. దీనికి తోడు అలాంటి మహిళల్లో కొందరికి జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. జీర్ణ సమస్యలు వస్తాయి. ఇలా ప్రపంచ వ్యాప్తంగా దాదాపుగా 90 శాతం మంది మహిళలు ఏదో ఒక సమయంలో ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటుంటారని గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఈ నొప్పులకు గాను ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. పలు ఇంటి చిట్కాలను పాటిస్తుంటే ఈ సమస్యల నుంచి సులభంగా బయట పడవచ్చు.



**కిస్మిస్‌లు, అరటి పండ్లు..**

నెలసరి సమయంలో తీవ్రమైన నొప్పులు ఉండే వారు రాత్రి పూట నీటిలో గుప్పెడు కిస్మిస్‌లను, కొద్దిగా కుంకుమ పువ్వును వేసి నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయాన్నే ఆ నీళ్లను తాగి అనంతరం అందులో నానిన ఆ పదార్థాలను తినాల్సి ఉంటుంది. ఇలా చేస్తుండడం వల్ల ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ చిట్కాను రోజూ పాటిస్తుంటే నెలసరి సమయంలో వచ్చే నొప్పులను చాలా వరకు తగ్గించుకోవచ్చు. మహిళలకు ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు ఉండవు. ఈ చిట్కాను పాటించడం వల్ల ఒత్తిడి, ఆందోళన సైతం తగ్గుతాయి. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. ఇక మహిళలు నెలసరి సమయంలో అరటి పండ్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల అనేక సమస్యలను తగ్గించుకోవచ్చు. అరటి పండ్లలో ఉండే విటమిన్ బి6, పొటాషియం నొప్పులను తగ్గించేందుకు అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే ఈ పండ్లను తినడం వల్ల గ్యాస్ తగ్గుతుంది. జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**దుంపలు..**

మహిళలు నెలసరి సమయంలో చిలగడదుంపలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. అలాగే ముల్లంగి, బీట్ రూట్ వంటి దుంపలను సైతం తినవచ్చు. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు, సంక్లిష్టమైన పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు రోగ నిరోధఖ శక్తి పెరిగేలా చేస్తాయి. శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల నెలసరి నొప్పులు తగ్గుతాయి. అలాగే ఈ దుంపల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గించి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. వీటిల్లో ఉండే పాలిఫినాల్స్ రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక మహిళలు ఈ దుంపలను తింటుంటే ఫలితం ఉంటుంది. రుతు సమయంలో వచ్చే నొప్పులను తగ్గించుకోవచ్చు.

**చిరు ధాన్యాలు..**

మహిళలు చిరు ధాన్యాలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. కొర్రలు, అరికెలు, సామలు, ఊదలు, రాగులు, జొన్నలు, సజ్జలు వంటి చిరుధాన్యాలను రోజూ తింటుండాలి. వీటిల్లో ఉండే ఫైబర్ అధిక బరువును తగ్గించడంతోపాటు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే ఈ ధాన్యాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల స్త్రీలకు రుతు సమయంలో ఉండే నొప్పులు తగ్గిపోతాయి. అలాగే హార్మోన్ల సమస్యలు తగ్గుతాయి. శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు, యాక్టివ్‌గా ఉంటారు. కనుక మహిళలు రోజూ చిరు ధాన్యాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. అలాగే మహిళలు రోజుకు ఒక టీస్పూన్ చొప్పున నెయ్యిని తింటుండాలి. దీని వల్ల కూడా నొప్పులు, వాపులను తగ్గించుకోవచ్చు. నెయ్యిని తినడం వల్ల చర్మం పగలకుండా సురక్షితంగా ఉంటుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకుంటుంటే మహిళలు తమకు నెలసరి సమయంలో వచ్చే నొప్పులను చాలా వరకు తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.



# వెల్లుల్లితో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో మీకు తెలుసా..?



మన ఇంట్లోని వంటిల్లే ఓ వైద్యశాల వంటిదే. ఇందులో ఎన్నో రకాల ఔషధాలు ఉంటాయని తెలిసినా.. కానీ వాటి గురించి పెద్దగా ఎవరికీ తెలియదు. మన ఆరోగ్యానికి మేలు చేసే ఔషధాల్లో వెల్లుల్లి సైతం ఒకటి. సాధారంగా వంటల్లో ఎక్కువగా రుచి కోసం వెల్లుల్లిని వాడుతుంటారు కానీ.. వీటిని తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి మాత్రం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ప్రస్తుతం వేగంగా పెరుగుతున్న గుండెజబ్బుల సమస్యను నియంత్రించడంలో సహాయపడే ఎన్నో ఔషధ గుణాలు వెల్లుల్లిలో ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు పేర్కొంటున్నారు. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని పరిశోధనలు సైతం చెబుతున్నాయి. ముఖ్యంగా కొలెస్ట్రాల్, హైబీపీ వంటి గుండెజబ్బులకు కారణవ-ంయ్యే సమస్యలను నియంత్రించడంలో సమర్థవంతంగా ఉపయోగపడుతుంది.

వెల్లుల్లితో కలిగే ప్రయోజనాల గురించి ఆయుర్వేదమే కాకుండా వైద్యశాస్త్రం సైతం చెబుతున్నది. వెల్లుల్లిలో అనేక సమ్మేళనాలు, పోషకాలున్నాయి. వీటితో శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రోజు ఉదయం మూడు నాలుగు వెల్లుల్లి రెబ్బలని ఖాళీ కడుపుతో తీసుకోవడం ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. వెల్లుల్లితో ఎలాంటి ప్రయోజనాలుంటాయో ఓసారి తెలుసుకుందాం..

**గుండెజబ్బుల ప్రమాదం తగ్గుతుంది**

గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి, తీవ్రమైన గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడే అనేక ఔషధ గుణాలు వెల్లుల్లిలో ఉన్నాయని అధ్యయనాలు గుర్తించాయి. పలు అధ్యయనాల్లో రక్తపోటును తగ్గించడంలో వెల్లుల్లి ఓ ముఖ్యమైన ఔషధమని తేలింది. వెల్లుల్లి సారం 24 వారాల వ్యవధిలో రక్తపోటును తగ్గించడంలో మెడిసిన్స్ మాదిరిగానే ప్రభావవంతంగా ఉంటుందని తేల్చారు.

**కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది..**

ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రెబ్బల్ని తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుందని పరిశోధకులు గుర్తించారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండెజబ్బలకు ప్రధాన కారణమని వైద్యులు పేర్కొంటున్నారు. వెల్లుల్లిని తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గి, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. ప్రస్తుతం వెల్లుల్లి ఆరోగ్యకరమైన కొవ్వుపై ఏమైనా ప్రభావం చూపుతుందా? అనే విషయంపై అధ్యయనాలు స్పష్టత ఇవ్వలేకపోయాయి.

**రోగ నిరోధకశక్తి..**

వెల్లుల్లిని తీసుకుంటే రోగనిరోధకశక్తిని పెంచడంలో సహాయపడుతుందని నిపుణులు తెలిపారు. జలుబు, ఫ్లూ వంటి వైరస్‌ల వల్ల వచ్చే వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. దగ్గు, జ్వరం, జలుబును అరికడుతుంది. నిత్యం రెండు వెల్లుల్లి రెబ్బలను తింటే ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. చాలాకాలంగా ఉన్న నాసికా, గొంతు ఇన్ఫెక్షన్లను సైతం నివారిస్తుంది. ముఖ్యంగా చిన్నపిల్లల్లో మంచి ఫలితాలుంటాయి.

# గ్రీన్ టీ లేదా బ్లాక్ టీ..

## ఎందులో ఎక్కువ పోషకాలు ఉంటాయి.. దేన్ని తాగితే మనకు మేలు జరుగుతుంది..?

ఆరోగ్యంగా ఉండేందుకు రోజూ గ్రీన్ టీ తాగాలని వైద్యులు చెబుతుంటారు. అలాగే బ్లాక్ టీని కూడా తాగాలని సూచిస్తుంటారు. గ్రీన్ టీ, బ్లాక్ టీని వేర్వేరుగా తయారు చేస్తారు. వీటి తయారీకి ఉపయోగించే టీ ఆకులు కూడా వేరేగా ఉంటాయి. అయితే కొందరు గ్రీన్ టీని తాగమని చెబితే, కొందరు బ్లాక్ టీ మంచిదని అంటారు. మరి వాస్తవానికి ఈ రెండు టీలలో దేన్ని తాగాల్సి ఉంటుంది..? ఏ టీలో ఎక్కువ పోషకాలు ఉంటాయి..? ఏ టీని రోజూ తాగితే మనం ఆరోగ్యంగా ఉండవచ్చు..? అని చాలా మందికి సందేహాలు కలుగుతుంటాయి. వీటికి వైద్యులు సమాధానాలు చెబుతున్నారు. గ్రీన్ టీ, బ్లాక్ టీ రెండింటికి సంబంధించి తేయాకులను కూడా %ఝుఎవశ్రీశ్రీఝు ౦ఱఅవఅంఱం% అనే మొక్క నుంచి సేకరిస్తారు. కానీ ఈ ఆకులను వేర్వేరుగా ప్రాసెస్ చేస్తారు. దీంతో గ్రీన్ టీ, సాధారణ టీ రెడీ అవుతాయి. గ్రీన్ టీ గా తయారు అయ్యే ఆకులు కాస్త తక్కువ ప్రాసెస్ చేయబడతాయి. సాధారణ టీ గా మారే ఆకులను ఎక్కువగా ప్రాసెస్ చేస్తారు. వీటిని పొడిగా మారుస్తారు. అనంతరం దీంతో బ్లాక్ టీ తయారు చేసుకోవాల్సి ఉంటుంది.

**తయారీ వేర్వేరు..**

Camellia sinensis ఆకులను ఉడికించగా తయారు అయ్యే ఆకులను గ్రీన్ టీ ఆకులుగా వ్యవహరిస్తారు. కానీ %ఝుఎవశ్రీశ్రీఝు ౦ఱఅవఅ-౦ఱం% ఆకులను పొడి చేసి పులియ బెట్టడం ద్వారా సాధారణ టీ పొడిని తయారు చేస్తారు. కనుక గ్రీన్ టీ, సాధారణ టీ తయారీ వేరుగా ఉంటుంది. అయితే ఈ రెండు టీలు మనకు దాదాపుగా ఒకేలాంటి లాభాలను అందిస్తాయి. కానీ పోషకాలు మాత్రం భిన్నంగా ఉంటాయి. ఈ రెండు టీలలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. గ్రీన్ టీలో కాటెకిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అలాగే బ్లాక్ టీలో థియా ఫ్లేవిన్స్, థియారుబిజిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. గ్రీన్ టీని సేవించడం వల్ల కెఫీన్ చాలా తక్కువగా లభిస్తుంది. కానీ బ్లాక్ టీలో కెఫీన్ అధికంగా ఉంటుంది. గ్రీన్ టీ కాస్త చేదుగా, వగరుగా ఉంటే, బ్లాక్ టీ పులిసిన రుచిని కలిగి ఉంటుంది.



**క్యాన్సర్లు రాకుండా..**

గ్రీన్ టీని సేవించడం వల్ల మనకు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ముఖ్యంగా గ్రీన్ టీని తాగితే ఈజీసీజీ అనే సమ్మేళనం లభిస్తుంది. ఇది చాలా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. మన శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించి వాపులను తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల బ్రెస్ట్, ప్రోస్టేట్, కోలన్ వంటి క్యాన్సర్లు రాకుండా నివారించవచ్చు. ఇక బ్లాక్ టీలో టీ పొడి ప్రాసెసింగ్‌కు గురవుతుంది కనుక చాలా వరకు ఈజీసీజీ నశిస్తుంది. అయినప్పటికీ పలు ఇతర యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఈజీసీజీ లాంటి లాభాలనే అందిస్తాయి. కానీ చాలా తక్కువ శక్తివంతమైనవి. కనుక క్యాన్సర్లకు అడ్డుకట్ట వేయడంలో బ్లాక్ టీ కన్నా గ్రీన్ టీ ఎంతో మెరుగ్గా పనిచేస్తుంది. ఇక ఈ రెండు టీలు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**దేన్ని తాగాలి..?**

ఇక బ్లాక్ టీని సేవిస్తే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఈ విషయంలో గ్రీన్ టీ కన్నా బ్లాక్ టీ ఎంతో మెరుగ్గా పనిచేస్తుంది. అయితే మనస్సు ప్రశాంతంగా మారాలంటే మాత్రం గ్రీన్ టీని సేవించాల్సి ఉంటుంది. ఇక అధిక బరువును తగ్గించడంలో బ్లాక్ టీ కన్నా గ్రీన్ టీ ఎంతో ఉత్తమంగా పనిచేస్తుంది. గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే ఈ రెండు టీలను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు జరుగుతుంది. ఇవి ప్రీ బయోటిక్ ఆహారాలుగా పనిచేస్తాయి. అందువల్ల వీటిని తాగితే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. అయితే ఆరోగ్యంగా ఉండేందుకు ఈ రెండు రకాల టీలలో దేన్ని తాగాలి.. అంటే.. రెండింటినీ తాగాలని వైద్యులు చెబుతున్నారు. ఉదయం బ్లాక్ టీని, సాయంత్రం గ్రీన్ టీని ఒక కప్పు మోతాదు చొప్పున తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. రెండు రకాల టీలను సేవించడం వల్ల అన్ని లాభాలను పొందవచ్చని అంటున్నారు.

# గువాహటి టెస్టుపై సౌతాఫ్రికా పట్టు

**ఘోర పరాజయం దిశగా టీమిండియా**

**పెవిలియన్‌కు క్యూ కట్టిన భారత బ్యాటర్లు**

**201 పరుగులకే ఆలౌటైన భారత్**

**మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభణ**

**సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 26/0**




గువాహటి వేదికగా భారత్‌తో జరుగుతున్న టెస్టులో సౌతాఫ్రికా పట్టుబిగించింది. ఆల్‌రౌండ్ షోతో భారీ ఆధిక్యం దిశగా సాగిపోతుంది. మూడో రోజు ఆట ముగిసేసరికి సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 26/0 స్కోరుతో నిలిచింది. క్రీజులో రికెల్‌టన్ (13), మార్‌క్రమ్ (12) ఉన్నారు. దీంతో ప్రస్తుతం సౌతాఫ్రికా 314 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. బుమ్రా వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మార్‌క్రమ్‌కు లైఫ్ వచ్చింది. అతడు ఇచ్చిన కాస్త కష్టతరమైన క్యాచ్‌ను, సెకండ్ స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ అందుకోవడానికి బాగానే ప్రయత్నించినా విఫలమయ్యాడు. అంతకుముందు 9- 0 స్కోర్?తో మూడో రోజు ఆట ప్రారంభించిన టీమ్‌ఇండియా 201 పరుగులకే కుప్పకూలింది. సౌతాఫ్రికా పేసర్ మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభించాడు. భారత్ టాప్ ఏడుగురు బ్యాటర్లలో ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (58 పరుగులుబీ 97 బంతుల్లో 7x4, 1x6) ఒక్కడే రాణించాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. భారత్ తొలి ఇన్నింగ్స్?లో ఒక దశలో 95/1తో మెరుగైన స్థితిలోనే కనిపించింది. కానీ ఆ తర్వాతే ఆట పూర్తిగా మారిపోయింది. టీమ్‌ఇండియా టపటపా వికెట్లు చేజార్చుకొని 122- 7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ (22 పరుగులు), సాయి సుదర్శన్ (15 పరుగులు) విఫలమయ్యారు. ధ్రువ్ జురెల్ డకౌట్ కాహా (0), రిషభ్ పంత్ (7 పరుగులు), రవీంద్ర జడేజా (6 పరుగులు), నితీశ్ కుమార్ రెడ్డి (10 పరుగులు) ఘోరంగా విఫలమయ్యారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (48 పరుగులుబీ 92 బంతుల్లో 2x4, 1x6), కుల్దీప్ యాదవ్ (19 పరుగులుబీ 134 బంతుల్లో) పోరాడారు. ఈ జోడీ ఎనిమిదో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. దీంతో భారత్ స్కోర్ 200ం దాటగలిగింది. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్ 6 వికెట్లతో భారత్‌ను దెబ్బకొట్టగా, సైమన్ హర్మర్ 3, కేశవ్ మహరాజ్ ఒక వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్?లో సౌతాఫ్రితా తొలుత 489 పరుగుల భారీ స్కోర్ చేయగా, భారత్ 201 పరుగులకే ఆలౌటైంది. రూల్స్ ప్రకారం భారత్ ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే 290 పరుగులు చేయాల్సి ఉంది. కానీ, 201 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్ ఫాలో ఆన్ ఆడాల్సి ఉంది. కానీ, 288 పరుగులు వెనుకంలో ఉన్న భారత్‌ను ఫాలోఆన్ ఆడించడానికి అవకాశం ఉన్నా సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ఆడటానికే మొగ్గుచూపింది. బ్యాటింగ్‌లో ఔటాఫ్ సిలబస్‌లా దూసుకొచ్చి దుమ్మురేపిన మార్కో జాన్సెన్.. బౌలింగ్‌లోనూ నాలుగు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. అతనికి తోడు సిమన్ హర్మర్ రెండు వికెట్లతో చెలరేగాడు. దాంతో టీమిండియాకు కోలుకోలేని దెబ్బపడింది. ఇన్నింగ్స్ తేడాతో ఘోరపరాజయాన్ని మూటగట్టుకునే దిశగా భారత్ సాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతం చేసి రెండు రోజుల పాటు బ్యాటింగ్ చేస్తే తప్పా ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి నుంచి గట్టెక్కే అవకాశాలు లేవు. ఈ మ్యాచ్‌లో ఓడినా.. డ్రా చేసుకున్నా సిరీస్ 1-0తో సౌతాఫ్రికా కైవసం అవుతుంది. తొలి మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. అదే జరిగితే గౌతమ్ గంభీర్ కోచింగ్ కెరీర్‌లోనే ఈ పరాజయం ఓ మాయని మచ్చగా మిగిలిపోతుంది. ఇప్పటికే న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై 0-3తో క్లీన్ స్వీప్ అయిన భారత్.. మరో ఘోర పరాజయాన్ని ఖాతాలో వేసుకుంటుంది. ఈ ఓటమితో డబ్ల్యూటీసీ ఫైనల్ చేరే అవకాశాలు కూడా సన్నగిల్లుతాయి.




## ఐపీఎల్‌కు ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ గుడ్‌బై!!

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రతి సీజన్ ప్రారంభమయ్యే ప్రతిసారి.. ఎంఎస్ ధోనీకి ఇదే చివరి సీజన్ అంటూ అనేకసార్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కరోనా సంక్షోభం నుంచి అంటే 2020 నుంచి ధోనీ ఐపీఎల్‌కు కూడా రిటైర్మెంట్ ఇచ్చాడు అంటూ తెగ ట్రెండ్ చేస్తున్నారు. అయితే ఆయన గత ఐదేళ్లుగా ఐపీఎల్ ఆడుతూనే వచ్చాడు. కానీ, 2026 ఐపీఎల్ సీజన్ మాత్రం తలా ధోనికి చివరిదని అంటున్నారు. అయితే ఇది పుకారు మాత్రం కాదు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు చెందిన ఓ వ్యక్తి ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే అతని పేరు మాత్రం బయటకు రానివ్వడం లేదు. ఇదే క్రమంలో ధోనిని ఈ సీజన్ ను రిటైన్ చేసుకున్నా.. కొత్తగా సంజూ శాంసన్‌ను రాజస్థాన్ జట్టు నుంచి సీఎస్కే తెచ్చుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సంజూ కొత్త కెప్టెన్ అవుతాడనే వార్తలు వస్తున్న వేళ.. ధోనికి ఇదే చివరి సీజన్ అంటూ తెగ న్యూస్ వైరల్ అవుతుంది. ధోనితో పాటు మరికొందరు క్రికెటర్లకు ఇదే చివరి సీజన్ అంటూ చెబుతున్నారు. ఈ సీజన్ తర్వాత ఎంఎస్ ధోనీ రిటైర్మెంట్ తప్పనిసరి అంటూ వాదన వినిపిస్తుంది.ధోని 2026 ఐపీఎల్‌లో ఆడతాడని సీఎస్‌కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ధృవీకరించారు. అయితే ఇదే తన చివరి ఐపీఎల్ సీజన్ అంటూ బలమైన సంకేతాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ధోని మోకాలి నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ సామ్సన్ సీఎస్కే కి మారడం చాలా కీలకంగా పరిగణిస్తున్నారు. వికెట్ కీపర్ స్థానంతో పాటు కెప్టెన్సీ నిర్వహించుకునేందుకు సంజూ పనికొస్తాడని సీఎస్కే మేనేజ్‌మెంట్ భావించినట్లు తెలుస్తోంది. ఈ విధంగా ధోనికి ప్రత్యామ్నాయంగా సంజూ శాంసన్ మారబోతున్నాడని బలమైన సంకేతం సీఎస్కే యాజమాన్యం నుంచి వినిపిస్తుంది. ధోని కాకుండా, మరో ఇద్దరు సీనియర్ భారత ఆటగాళ్లకు ఇది చివరి ఐపీఎల్ సిరీస్ అయ్యే అవకాశం ఉంది. గుజరాత్ టైటాన్స్ జట్టులో అట్టిపెట్టుకున్న ఫాస్ట్ బౌలర్ ఇషాంత్ శర్మ గత కొన్నేళ్లుగా మంచి ఫామ్‌లో లేడు. 2025 సీజన్‌లో అతను 7 మ్యాచ్‌లు ఆడి 4 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. దీంతో పాటు అతని ఎకానమీ రేటు 11.80గా ఉంది. ఫిట్‌నెస్, వయస్సు కారణంగా ఇషాంత్ శర్మ 2026 సీజన్ తర్వాత రిటైర్ అయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. గతేడాది ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు నాయకత్వం వహించిన రహానే.. బ్యాటింగ్‌తో కొంతవరకు బాగా రాణించినప్పటికీ (12 మ్యాచ్‌ల్లో 390 పరుగులు) జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమయ్యాడు. దీంతో గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఎనిమిదో స్థానంలో నిలిచింది. అయినా కొందరి సన్నిహితుల సమాచారం ద్వారా రహానే కూడా వచ్చే సీజన్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు గుడ్‌బై చెప్పిన రోహిత్ శర్మ ఇప్పుడు ఐపీఎల్‌కు వీడ్కోలు చెప్పనున్నారని సమాచారం. ఈ టోర్నీకి రిటైర్మెంట్ చెప్పి.. పూర్తిగా వన్డేలపై దృష్టి పెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా రాబోయే వన్డే ప్రపంచకప్ టార్గెట్ పెట్టుకున్నట్లు అంటున్నారు.

## గంభీర్ పేరుతో సోషల్ మీడియాలో గందరగోళం



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పేరుతో సైబర్ కేటుగాళ్లు సోషల్ మీడియాలో గందరగోళం సృష్టించారు. గంభీర్ పేరు, ఫోటోతో ఒక నకిలీ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాను సృష్టించి, అందులో ఆయన కోచ్ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు పోస్ట్ చేయడం క్రికెట్ వర్గాల్లో కలకలం రేపింది. ఇటీవల భారత జట్టు ప్రదర్శనపై, ముఖ్యంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా పర్యటనల సమయంలో మిశ్రమ ఫలితాలు వస్తున్న నేపథ్యంలో, సోషల్ మీడియాలో గంభీర్ పేరుతో ఉన్న ఒక ఖాతా నుంచి ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. "భారత జట్టు కోచ్ బాధ్యతల నుంచి నేను తప్పుకుంటున్నాను. నాకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు" అనే అర్థం వచ్చేలా ఆ పోస్ట్ ఉంది. అచ్చం గంభీర్ అధికారిక ఖాతాను పోలిన విధంగా ప్రొఫైల్ పిక్చర్, బయో ఉండటంతో చాలా మంది నెటిజన్లు, క్రికెట్ అభిమానులు ఇది నిజమే అని పొరపడ్డారు. దీంతో క్షణాల్లో ఆ పోస్ట్ వైరల్ అయ్యింది. జట్టు వరుస వైఫల్యాల కారణంగా గంభీర్ ఈ నిర్ణయం తీసుకున్నారని కొందరు అభిమానులు ఆవేదన వ్యక్తం చేయగా, మరికొందరు ఇది ఫేక్ న్యూస్ అని అనుమానం వ్యక్తం చేశారు. ఆ పోస్ట్ చేసిన ఖాతాను నిశితంగా పరిశీలించగా, అది గంభీర్ అధికారిక ఖాతా కాదని తేలింది. గంభీర్ అధికారిక ఖాతాకు ఉండే 'వెరిఫైడ్ టిక్' లేకపోవడం, యూజర్ నేమ్‌లో చిన్నపాటి మార్పులు ఉండటాన్ని గమనించిన నెటిజన్లు.. ఇది సైబర్ కేటుగాళ్ల పనే అని నిర్ధారించారు. ఎవరో ఆకతాయిలు కావాలనే గందరగోళం సృష్టించడానికి ఈ పని చేశారని స్పష్టమైంది. ఇలాంటి సున్నితమైన సమయంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారి పేరుతో ఫేక్ న్యూస్ సృష్టించడంపై అభిమానులు మండిపడుతున్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి వార్తను గుడ్డిగా నమ్మవద్దని, అధికారిక ఖాతాల నుండి వచ్చే సమాచారాన్నే పరిగణలోకి తీసుకోవాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం గంభీర్ తన కోచ్ బాధ్యతల్లోనే కొనసాగుతున్నారు.




## నవంబర్ 30 న చరిత్ర సృష్టించనున్న కోహ్లీ-రోహిత్

భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. సౌతాఫ్రికాతో త్వరలో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌తో స్టార్ ఆటగాళ్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జోడీ ఒక అరుదైన చరిత్ర సృష్టించడానికి సిద్ధమవుతోంది. ఈ ఇద్దరు ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు కలిసి 391 మ్యాచ్‌లు ఆడారు. ఇదే సంఖ్యలో క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ జోడీ కూడా మ్యాచ్‌లు ఆడారు. కాబట్టి నవంబర్ 30న సౌతాఫ్రికా పై తొలి వన్డే కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కలిసి మైదానంలోకి అడుగుపెడితే వారు సచిన్-ద్రవిడ్ రికార్డును అధిగమించి, భారతదేశం తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన నంబర్ 1 జోడీగా చరిత్ర సృష్టించనున్నారు.ఈ వన్డే సిరీస్‌కు సంబంధించి బీసీసీఐ ఆదివారం (నవంబర్ 23) స్క్వాడ్‌ను ప్రకటించింది. రెగ్యులర్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ అయిన కేఎల్ రాహుల్‌కు తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించారు. భారత గడ్డపై చాలా రోజుల తర్వాత రోహిత్-కోహ్లీ జోడీని చూడబోతున్నందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చివరిసారిగా వీరిద్దరూ స్వదేశంలో ఐపీఎల్ టోర్నమెంట్‌లో మాత్రమే కలిసి ఆడారు. రోహిత్-కోహ్లీ జోడీతో పాటు, సచిన్-ద్రవిడ్ (391), ద్రవిడ్-గంగూలీ (369), సచిన్-కుంబ్లే (367), సచిన్-గంగూలీ (341) జోడీలు కూడా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన అగ్రశ్రేణి భారత జోడీలలో ఉన్నాయి. భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లు రాంచీ, రాయ్‌పూర్, విశాఖపట్నంలో జరగనున్నాయి. మొదటి వన్డే నవంబర్ 30న రాంచీలో, రెండో వన్డే డిసెంబర్ 3న రాయ్‌పూర్‌లో, చివరి వన్డే డిసెంబర్ 6న విశాఖపట్నంలో జరగనుంది.వన్డే సిరీస్‌కు భారత స్క్వాడ్: కేఎల్ రాహుల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, రిషబ్ పంత్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ కృష్ణ, ధ్రువ్ జురెల్, అర్ష్‌దీప్ సింగ్

## రొనాల్డో చిరస్మరణీయమైన గోల్



పురుషుల ఫుట్‌బాల్ ప్రపంచంలోనే అత్యంత గొప్ప ఆటగాళ్లలో ఒకరైన క్రిస్టియానో రొనాల్డో తన 40వ ఏట కూడా అద్భుతమైన ఆటతీరును ప్రదర్శిస్తూ అభిమానులను అలరిస్తున్నాడు. సౌదీ అరేబియాలోని ప్రతిష్ఠాత్మక ఫుట్‌బాల్ క్లబ్ అల్ నాసర్ తరఫున ఆడుతున్న క్రిస్టియానో రొనాల్డో.. సౌదీ ప్రో లీగ్ మ్యాచ్‌లో అల్ ఖలీజ్ జట్టుపై చిరస్మరణీయమైన గోల్‌తో మరోసారి వార్తల్లో నిలిచాడు. రియాద్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో అల్ నాసర్.. అల్ ఖలీజ్‌పై 4-1 తేడాతో ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయం సౌదీ ప్రో లీగ్ ఈ సీజన్లో అల్ నాసర్‌కు వరుసగా తొమ్మిదో విజయం కావడం విశేషం. క్రిస్టియానో రొనాల్డో ఆటకు వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమే అని నిరూపించాడు. మ్యాచ్ ముగింపు దశలో చూపిన విన్యాసం ఫుట్‌బాల్ చరిత్రలో నిలిచిపోతుంది.మ్యాచ్ దాదాపుగా ముగిసి అల్ నాసర్ విజయం ఖాయమైన తరుణంలో ఇంజరీ టైమ్‌లోని 90ం6వ నిమిషంలో క్రిస్టియానో రొనాల్డో తన అసాధారణమైన బైసైకిల్ కిక్‌తో గోల్ చేశాడు. బైసైకిల్ కిక్ లేదా ఓవర్‌హెడ్ కిక్ అనేది ఫుట్‌బాల్‌లో అత్యంత క్లిష్టమైన కిక్‌గా పరిగణించబడుతుంది. ఆటగాడు గోల్‌పోస్టుకు వెన్ను చూపి, గాలిలోకి వెనక్కి పడుతూ, తన కాళ్లను సైకిల్ పెడల్స్‌ను తొక్కే విధంగా గాల్లో వేగంగా తిప్పుతూ బంతిని గోల్ వైపు కొడతాడు. దీనికి ఎంతో ఫిట్‌నెస్ కావాల్సి ఉంటుంది. నవాఫ్ బౌషాల్ ఇచ్చిన క్రాస్‌ను అందుకున్న రొనాల్డో.. తన 40 ఏళ్ల వయస్సులో కూడా యువకుడిలా గాలిలోకి లేచి ఈ ఫీట్‌ను పూర్తి చేయడం అభిమానులకు పండుగలా అనిపించింది. ప్రేక్షకులు కళ్లార్పకుండా ఆ దృశ్యాన్ని వీక్షించారు. సౌదీ ప్రో లీగ్ ఈ సీజన్‌లో రొనాల్డోకు ఇది 10వ గోల్. అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాళ్ల జాబితాలో అతను అగ్రస్థానం కోసం పోటీ పడుతున్నాడు. తన కళాత్మక గోల్‌తో ఉప్పొంగిన రొనాల్డో.. ఈ అద్భుతమైన క్షణాన్ని తన అభిమానులతో పంచుకునేందుకు వీడియోను తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశాడు. "ఉత్తమ శీర్షిక విజేతగా నిలుస్తుంది" అని పోస్ట్ చేసి, తన ఫాలోయర్‌లను ఈ గోల్‌కు సరిపోయే అద్భుతమైన శీర్షిక ఇవ్వమని కోరాడు. ఈ మ్యాచ్‌లో రొనాల్డో గోల్ చివరి మెరుపు మాత్రమే. అంతకుముందు జట్టు విజయం కోసం ఇతర కీలక ఆటగాళ్లు కృషి చేశారు. జోవో ఫెలిక్స్ 37వ నిమిషంలో అల్ నాసర్‌కు మొదటి గోల్‌ను అందించాడు. 42వ నిమిషంలో, బ్రెజిల్ యువ ఆటగాడు వెస్లీ మరో గోల్‌తో ఆధిక్యాన్ని పెంచాడు. అల్ ఖలీల్ తరఫున మురాద్ అల్ హవ్సావీ 47వ నిమిషంలో గోల్ చేసి కాస్త ఉత్సాహాన్నిచ్చినా.. 77వ నిమిషంలో స్టార్ ఆటగాడు సాదియో మానే చేసిన గోల్ అల్ నాసర్ విజయాన్ని ఖాయం చేసింది. సౌదీ ప్రో లీగ్ 2025-26 సీజన్‌లో అల్ నాసర్ అద్భుతమైన ప్రదర్శన చేస్తోంది. గతంలో 10 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన అల్ నాసర్ చివరిసారిగా 2018-19లో టైటిల్‌ను గెలుచుకుంది. గత మూడు సీజన్లలో రెండుసార్లు రెండో స్థానంలో నిలిచిన ఈ క్లబ్, ఈసారి రొనాల్డో సారథ్యంలో సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికి లీగ్ టైటిల్‌ను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

## కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స

## సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి

## స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు



భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్ ధర్మేంద్ర అంత్యక్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య, ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు.



## రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

### స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు



**ముంబై,నవంబర్24(ఆర్ఎన్ఎ):** సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లీ శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు' అని రాష్ట్రపతి ముర్మ, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు. ధర్మేంద్ర 1935 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్నారు. 1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ-మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు. 1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే'తో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన 'అన్‌పఢ్ ', 'బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ జూమ్ కే' తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'షోలే', 'ధర్మవీర్', 'చుప్కే చుప్కే', 'మేరా గావ్ మేరా దేశ్', 'డ్రీమ్ గర్ల్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. ధర్మేంద్ర కెరీర్‌లో దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. చివరిగా షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా' చిత్రంలో వెండితెరపై కనిపించారు.

## ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్లుగా రాజాసాబ్

### పాట విడుదల సందర్భంగా దర్శకుడు మారుతి


### ఎన్టీఆర్ అభిమానులకు క్షమాపణలు

ప్రభాస్ అభిమానులు తనపై పెట్టుకున్న నమ్మకానికి మించి 'ది రాజాసాబ్' ఉంటుందని దర్శకుడు మారుతి అన్నారు. ప్రభాస్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ది రాజాసాబ్'. తాజాగా ఈ సినిమా నుంచి 'రెబల్ సాబ్' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ.. ఈ చిత్రం విడుదలైన రోజు థియేటర్లు కేరింతలతో మార్మోగిపోవడం ఖాయమన్నారు. అందుకు తనదే హామీ అని చెప్పారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది కుమార్ హీరోయిన్లుగా కనిపించనున్న ఈ చిత్రం జనవరి 9న విడుదల కానుంది. ప్రభాస్ కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఒక్కో అప్‌డేట్ ఇస్తోంది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'రెబల్ సాబ్'ను విడుదల చేసింది. తమన్ స్వరాలు సమకూర్చిన పాట ప్రస్తుతం ట్రెండ్ అవుతోంది. ఇకపోతే మారుతి వివాదంలో చిక్కారు. మైక్ ముందు ఉంది కదా అని ఏదో ఒకటి అనేస్తున్నారు.. ట్రోల్స్ కు గురవుతున్నారు.. మళ్లీ



తిరిగి క్షమాపణలు కోరుతున్నారు. తాజాగా డైరెక్టర్ మారుతీ.. ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పాడు. రిలీజ్ డేట దగ్గరపడుతుండడంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన మారుతీ.. రాజా సాబ్ నుంచి రెబల్ సాబ్ అంటూ సాగే సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్ లో మారుతీ.. ఎన్టీఆర్ ని అవమానించడంటూ ఫ్యాన్స్ రచ్చ చేయడం మొదలుపెట్టారు. ఈ ఈవెంట్ లో మారుతీ మాట్లాడుతూ.. 'కాలర్ ఎగరేసుకుంటారు.. అట్లా చెప్పను. ఎందుకంటే అవ్వన్నీ ఆ కట్ అవుట్ ముందు చాలా చిన్నవి అయిపోతాయి. నేను ప్రస్తుతం రెబెల్ యూనివర్సిటీలో చదువుకుంటున్నా. ప్రభాస్ ఫోటో జేబులో ఉంటే చాలు ఎలాంటి డైరెక్టర్ అయిన టాప్ డైరెక్టర్ అయిపోతాడు' అంటూ చెప్పుకొచ్చాడు. వార్ 2 ఈవెంట్ లో ఎన్టీఆర్ ఇలానే కాలర్ ఎగరవేసి తమ సినిమా హిట్ అవుతుందని చెప్పాడు. ఇప్పుడుమారుతీ ఎన్టీఆర్ నే అన్నాడని, తమ హీరోని పొగడడంలో తప్పు లేదు కానీ, వేరే హీరోతో కంపేర్ చేయడం .. ఆ హీరోని అవమానించడమే అని చెప్పుకొస్తున్నారు. ఇక ఈ విషయం పెద్దది కాకుండా మారుతీ ఆదిలోనే తుంచేశాడు. ఫ్యాన్స్ కి సారీ చెప్పి ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టాడు. ' ముందుగా నేను ప్రతి అభిమానికి హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నాను. ఎవరినీ బాధపెట్టడం లేదా అగౌరవపరచడం నా ఉద్దేశ్యం కాదు. కొన్నిసార్లు మాటల ప్రవాహంలో మనం అనుకున్న మాటలు అనుకున్నట్లు రాకపోవచ్చు. నేను అన్న మాటలు వేరే విధంగా అర్థం చేసుకున్నందుకు నేను చింతిస్తున్నాను. ఎన్టీఆర్ గారి పట్ల మరియు ఆయన అభిమానులందరి పట్ల నాకు అపారమైన గౌరవం ఉంది. సినిమా పట్ల,మీ హీరో పట్ల మీరు చూపే ప్రేమకు నేను నిజంగా విలువ ఇస్తున్నాను. ఇది నేను ఉద్దేశ్యపూర్వకంగా చేయలేదని మనస్ఫూర్తిగా చెప్తున్నాను. ఈ విషయాన్ని అభిమానులు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చాడు.

## నటి శ్రద్ధాకపూర్‌కు గాయం



నటి శ్రద్ధాకపూర్ ప్రస్తుతం 'ఈతా'లో నటిస్తోన్న సందర్భంగా ఇటీవల ఈ సినిమా షూటింగ్‌లో ఆమె కాలుకు గాయమైంది. దీంతో అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా తన హెల్త్ అప్‌డేట్‌ను శ్రద్ధా పంచుకున్నారు. విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒక అభిమాని గాయం ఎలా ఉందని పోస్ట్ పెట్టగా దానికి ఆమె రిప్లై ఇచ్చారు. 'పెద్ద దెబ్బ ఏం కాదు.. కాలి కండరానికి దెబ్బ తగిలి కొంచెం ఫ్రాక్చర్ అయింది. డాక్టర్లు విశ్రాంతి తీసుకోమన్నారు. నేను క్షేమంగానే ఉన్నా. త్వరలోనే మీ ముందుకు వస్తాను' అని చెప్పారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో 'ఈతా' తెరకెక్కుతోంది. ఇటీవల నాసిక్‌లో ఒక భారీ సెట్ వేసి షూటింగ్ నిర్వహిస్తుండగా శ్రద్ధా కాలికి గాయమైంది. భారీ కాస్ట్యూమ్స్ ధరించి డ్యాన్స్ వేస్తుండగా ప్రమాదం జరిగింది. ఎడమ కాలుకు గాయం కావడంతో షూటింగ్‌ను కొన్ని రోజులు నిలిపివేశా రు . ఈ సినిమా కోసం ఆమె 15 కిలోల బరువు పెరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463